


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, | ఆదివారం సెప్టెంబర్ 27,2026

## ఘనంగా పోషణ మహోత్సవాలు.

**నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధి,సెప్టెంబర్26(విజన్ ఆంధ్ర):**




పెద్దవూర మండల పరిధిలోని సంగారం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఈసం రమేష్,అనుముల ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగా సూపర్వైజర్ వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లోనూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.పోషణ మహోత్సవాల విశిష్టతను తెలియజేశారు.తల్లిపాల విశిష్టతను,అప్పుడే పుట్టిన బిడ్డకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి కొద్దికొద్దిగా మోతాదులో మొదలుపెట్టి పూర్తిగా రెండేళ్ల వయసు వచ్చేవరకు ఆహార అలవాట్లు వచ్చే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది కృషి చేస్తారన్నారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పౌష్టికాహారంతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రదర్శించారు.ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో కీలకమని పేర్కొన్నారు

# 50 ఏళ్ల బావి.. ఇంకెన్నాళ్లు..?

**చైర్‌పర్సన్ చెప్పినా.. కమిషనర్ పట్టించుకోరా..?**
**పాత బావి సమస్యపై కమిషనర్ నిర్లక్ష్యమా..?**
**ఫిర్యాదులు వెళ్లినా.. చర్యలు ఎక్కడ.**
**పాములు, దోమల బెడదతో కాలనీవాసుల నిరసన..**
**బావిని పూర్తిగా పూడ్చివేయాలని మహిళల ఆందోళన.**

**సూర్యాపేట సెప్టెంబర్ 26:(విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25వ వార్డు నాగులమ్మ గుడి సమీపంలో సుమారు 50 ఏళ్లుగా ఉన్న పాత బావి స్థానికులకు ఇబ్బందికరంగా మారిందని పేజి 2లో

## భారీగా ఇసుక డంపింగ్: మైనింగ్ అధికారుల ఆకస్మిక తనిఖీ

**అనుమతి పత్రాలతో కార్యాలయంలో సంప్రదించాలని ఆదేశం**
**దోసపహాడ్ మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్‌ల పర్యవేక్షణ**



2లో..

## వ్యవసాయానికి 18గంటల విద్యుత్ సరఫరా చేయాలి

**-ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**
**- చింతపల్లి బయన్న సిపిఐ (ఎం)మండల కార్యదర్శి**

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర ):**



ఎండుతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం రోజుకు కనీసం 18 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు విద్యుత్ కొరత రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి నీటిని ఆదా చేసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపి ఉంటే ప్రస్తుతం రైతులకు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి పేజి 2లో

## - ఉచిత మెగా వైద్య శిబిరం పేదలకు వరం

**-- జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి**





నేటి వాస్తవాలు సెప్టెంబర్ 26 వలిగొండ ( ప్రతినిధి) ఆరోగ్య గ్రామాల పరిరక్షణే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి అన్నారు వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కృష్ణారెడ్డితో పాటు వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి,కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజుతో కలిసి శనివారం ప్రారంభించారు ఎంఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్,యశోద హాస్పిటల్, జె ఆర్ రెడ్డి లయన్స్ హాస్పిటల్, సిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్యాన్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్స్, వారి ఆధ్వర్యంలో 500 మందికి ఉచితంగా కంటి పరీక్షలు,కంటి ఆపరేషన్లు,పంటి పరీక్షలు, గుండె పరీక్షలు, ఎముకల పరీక్షలు, బిపి షుగర్, పరీక్షలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు అనంతరం సర్పంచులను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో లయన్ కళ్లెం మోహన్ రెడ్డి,లయన్ కేసరి శ్రీనివాస్ రెడ్డి, లయన్ డాక్టర్ జె రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి, ఉప సర్పంచ్ దయ్యాల మల్లేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మసకబారుతున్న జీవితాలకు నాణ్యమైన చూపునిస్తున్న మానవతా మూర్తి:..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలో కంటి విప్లవం-16 శిబిరాలు, 12,306 మందికి పరీక్షలు, 2,673 మందికి ఉచిత ఆపరేషన్లు.**
**రాజకీయాలకు అతీతంగా సేవా రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఎమ్మెల్యే దంపతులు.**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 26,(విజన్ ఆంధ్ర)**



రాజకీయం అంటే కేవలం పదవి,అధికారం మాత్రమే అనుకునే ఈ రోజుల్లో, రాజకీయాన్ని సేవా మార్గంగా మార్చి,మసకబారుతున్న వేలాది నిరుపేద వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వ్యక్తి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఆయన సతీమణితో కలిసి చేస్తున్న సేవా కార్యక్రమాలు నేడు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.ఒక ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి, రోడ్లు,నిధులు అనే మాటలు సాధారణం.కానీ రాజగోపాల్ రెడ్డి గారు వాటికి తోడు,కంటికి కనిపించని ఒక గొప్ప సమస్యను గుర్తించారు. పేజి 2లో

# 50 ఏళ్ల బావి.. ఇంకెన్నాళ్లు..?

(మొదటి పేజీ తరువాయి..)

కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న బావిలో పాములు సంచరిస్తుండటంతో పాటు దోమల బెడద కూడా పెరిగిందని తెలిపారు.దీంతో బావి పరిసరాల్లో నివసించే ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.సమస్య పరిష్కారం కోసం శనివారం బావి వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో నిలబడి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బావి చాలాకాలంగా నిరుపయోగంగా ఉండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని చెప్పారు. రాత్రివేళల్లో మధ్యలో ఉన్న బావి వైపు వెళ్లాలంటే భయంగా ఉంటోందని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.బావిలో పాములు సంచరిస్తున్నాయని, దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.



వర్షాకాలంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోందని చెప్పారు.బావి చుట్టూ భద్రతా చర్యలు లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బావి సమస్యను 25వ వార్డు కౌన్సిలర్ స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లినట్లు కాలనీవాసులు తెలిపారు. వెంటనే సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేసిన కూడా పట్టించుకోవడం లేదని స్థానిక కౌన్సిలర్,ప్రజలు తెలియజేస్తున్నారు. కమిషనర్ కు చెప్పిన ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని వారు చెబుతున్నారు. అధికారులు స్పందించి స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే బావిని పూర్తిగా పూడ్చివేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. బావిని పూడ్చివేసి ప్రజలకు ప్రమాదం లేకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.నాగులమ్మ గుడికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బావి సమస్యను పరిష్కరించాలని మహిళలు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి బావిని పరిశీలించి, ప్రజల భద్రతకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మడ్డి వెంకన్న, స్వప్న, కల్పన, చిలుకమ్మ, నాగమణి, పూర్ణిమ, ఉష, రేణుక, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా ఇసుక డంపింగ్: మైనింగ్ అధికారుల ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి..)

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26( విజన్ ఆంధ్ర):** మండల కేంద్రంలో గత కొన్ని నెలలుగా భారీగా నిల్వ ఉంచిన ఇసుక డంపింగ్‌ను సూర్యాపేట జిల్లా మైనింగ్ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా మైనింగ్ ఏడి రఘుబాబు, జియాలజిస్ట్ విజయరామరాజులు సదరు ప్రాంతంలో నిల్వ ఉంచిన ఇసుకను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇసుక డంపింగ్‌కు సంబంధించిన అనుమతి (పర్మిషన్) పత్రాలను తీసుకొని తక్షణమే జిల్లా మైనింగ్ కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు ఆదేశించారు.అనంతరం, అధికారులు మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో గల మూసి నది పరివాహక ప్రాంతంలోని ఇసుక రీచ్‌ను సందర్శించారు. అక్కడ ఇసుక తవ్వకాలు, రవాణా తీరును నిశితంగా పరిశీలించి స్థానిక సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, పోలీస్ సిబ్బంది భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మసకబారుతున్న జీవితాలకు నాణ్యమైన చూపునిస్తున్న మానవతా మూర్తి:..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



అదే-పల్లెల్లో వయసు పైబడిన తల్లిదండ్రుల కంటి సమస్య...

పల్లెల్లో 60 ఏళ్లు దాటిన తల్లికి కంటి చూపు మసకబారితే ఆపరేషన్ చేయించడానికి కొడుకు దగ్గర డబ్బులు ఉండవు.హైదరాబాద్ తీసుకెళ్లే స్తోమత ఉండదు.దీంతో చాలా మంది వృద్ధులు ఇంటికే పరిమితమై,మసక చీకటిలోనే జీవితాన్ని గడిపేస్తున్నారు.ఈ బాధను దగ్గరగా చూసిన రాజగోపాల్ రెడ్డి,తన కన్నతల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ పేరు మీద ఫౌండేషన్ ను స్థాపించి,ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు.

ఫీనిక్స్ ఫౌండేషన్,ప్రఖ్యాత శంకర కంటి ఆసుపత్రి..

వైద్య బృందం సహకారంతో ఈ ఉద్యమం మొదలైంది.

అంకెల్లో చెబితేనే తెలుస్తుంది ఈ సేవ ఎంత గొప్పదో:...

ఇప్పటివరకు నియోజకవర్గంలో 16విడతలుగా ఉచిత కంటి వైద్యశిబిరాలు నిర్వహించారు.మొత్తం12,306 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు.అందులో కంటి శుక్లాలు ఉన్న 2,673 మందికి పూర్తి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి,వారికి తిరిగి చూపును ప్రసాదించారు.

కంటి అద్దాలు అవసరం ఉన్న 5,522 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు.ఇది కేవలం లెక్క కాదు, 2,673 కుటుంబాల్లో తిరిగి వెలిగిన దీపం.ఒక తల్లి తిరిగి తన మనవడి మొహాన్ని చూడగలిగింది,ఒక తండ్రి తిరిగి తన పొలం బాటను చూడగలిగాడు అంటే దానికి కారణం ఈ ఫౌండేషన్.

ఏ మండలాన్ని విడిచిపెట్టలేదు ప్రతి గడపకు వెళ్లిన సేవ..

ఈ శిబిరాలు కేవలం మునుగోడు కేంద్రంలోనే కాకుండా,నియోజకవర్గంలోని ప్రతి మండలానికి



వెళ్లి నిర్వహించడం విశేషం.

మునుగోడు మండలంలో 1వ విడతలో 216 మందికి,2వ విడతలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజల కోసం మునుగోడులో 3వ విడతలో 129 మందికి, నాంపల్లి మండల కేంద్రంలో 4వ విడతలో 229 మందికి, మర్రిగూడలో 5వ విడతలో 171 మందికి,చండూరు మండలం బంగారిగడ్డలో 6వ విడతలో 198 మందికి, ఘట్టుప్పల్ లో 7వ విడతలో 65 మందికి,నారాయణపూర్ లో 8వ విడతలో 132 మందికి,చౌటుప్పల్ మున్సిపాలిటీలో 9వ విడతలో 82 మందికి,చౌటుప్పల్ మండలంలో 10వ విడతలో 160 మందికి,మునుగోడులో 11వ విడతలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయంలో చండూరు ప్రాంత ప్రజలకు 12వ విడతలో 223 మందికి, నాంపల్లి ప్రజలకు 13వ విడతలో 228 మందికి, మర్రిగూడలో 14వ విడతలో 127 మందికి,చౌటుప్పల్ లో 15వ విడతలో 165 మందికి, మునుగోడులో 16వ విడతలో 183 మందికి ఆపరేషన్లు చేశారు.అయింశశశశశటే ఏ మండలం వారు కూడా "మా దగ్గరకు రాలేదు"అని అనడానికి వీలు లేకుండా,ప్రతి మండలానికి వెళ్లి సేవ చేశారు.

## ప్రతి వృద్ధుడికి పెద్ద కొడుకుగా:..

ఈ కార్యక్రమంలో అత్యంత గొప్పగా ప్రజలు చెప్పుకునేది ఏంటంటే రాజగోపాల్ రెడ్డి కేవలం ఎమ్మెల్యేగా కాకుండా, ఒక పెద్ద కొడుకుగా వ్యవహరిస్తున్నారు.ఆపరేషన్ అయిన ప్రతి అవ్వను,తాతను స్వయంగా పలకరించడం, వారికి భోజన సదుపాయం, వాహన సదుపాయం కల్పించడం,ఆపరేషన్ తర్వాత కూడా వారికి అవసరమైన మందులు ఇవ్వడం,ఇవన్నీ ఒక ప్రభుత్వ పథకంలో జరగవు.ఒక కుటుంబ సభ్యుడు మాత్రమే చేస్తాడు.



అందుకే మునుగోడు నియోజకవర్గంలోని అవ్వలు "మా రాజగోపాల్ రెడ్డి మా పెద్ద కొడుకు"అని ఆప్యాయంగా చెప్పుకుంటారు.

## లక్ష్యం 10వేల ఆపరేషన్లు- ఆగని ప్రయాణం:..

"మునుగోడునియోజకవర్గంలో కంటి సమస్యతో ఒక్కరు కూడా బాధపడకూడదు"అనేది రాజగోపాల్ రెడ్డి సంకల్పం.ఇప్పటివరకు 2,673 ఆపరేషన్లు చేశాం,రాబోయే రోజుల్లో 10వేల మందికి ఉచిత ఆపరేషన్లు పూర్తి చేయాలనేది ఆయన టార్గెట్.ఇది ఒక రాజకీయ నాయకుడు పెట్టుకున్న టార్గెట్ లా కాదు,ఒక సేవా సంస్థ పెట్టుకున్న మానవతా లక్ష్యంలా కనిపిస్తోంది.

అందులో భాగంగానే నేడు నారాయణపూర్ మండల కేంద్రంలో 17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం

నిర్వహిస్తున్నారు. నారాయణపూర్,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## ఎమ్మెల్యే అంటే ఇలా ఉండాలి..

ఈ రోజుల్లో చాలా మంది నాయకులు ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారు.కానీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలిచిన మొదటి రోజు నుండి నియోజకవర్గంలోనే ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో

పాలుపంచుకుంటూ,ఇలాంటి సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు.కంటి వెలుగు ఇవ్వడం అంటే ఒక మనిషికి మళ్లీ జీవితాన్ని ఇవ్వడమే.అలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్న కోమటిరెడ్డి దంపతులకు మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు.ఇలాంటి నాయకుడు ఉండటం మునుగోడు ప్రజల అదృష్టం.

# వ్యవసాయానికి 18గంటల విద్యుత్ సరఫరా చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చేది కాదన్నారు. వ్యవసాయానికి అవసరమైన మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని మరియు మోటార్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు నింపి పిల్ల కాలువల ద్వారా వ్యవసాయానికి నీళ్లు విడుదల చేయాలని అన్నారు పంటల సాగుకు అవసరమైన నీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను కోరారు.

1. వ్యవసాయానికి రోజుకు కనీసం 18 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి.
2. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు లేకుండా నిరంతర సరఫరా చేయాలి.
3. కాలిపోయిన, ఎండిపోయిన పంటలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలి.
4. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీటిని అందుబాటులో ఉంచి సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి.
5. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అవసరమైన సమయంలో నీటిని విడుదల చేయాలి.
6. విద్యుత్ కోతల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం ప్యాకేజీ ప్రకటించాలి.
7. వ్యవసాయ విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి.
8. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ నీటి వనరులు, సాగునీటి ప్రణాళిక అమలు చేయాలి.
9. రైతులకు విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రైతులతో కలిసి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, మండల కమిటీ సభ్యులు దండురవి, ఆమనగంటి ఐలయ్య, సోమనబోయిన సైదులు, మిర్యాల రాములు, దండు నాగరాజు, అరుణ జ్యోతి,నర్సింహ, సైదులు, శ్రీను రైతులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో ఘనంగా మాక్ ఎన్నికలు

### హెడ్ గర్ల్‌గా భవాని, హెడ్ బాయ్‌గా దుర్గా ప్రసాద్ రెడ్డి విజయం

### భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి

### ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం

**మర్రిగూడ, సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర):** విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో మర్రిగూడలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో శనివారం మాక్ ఎన్నికలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, ఎన్నికల ప్రక్రియ మరియు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ మాక్ ఎన్నికల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ నిర్వహణ, ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు తదితర అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ ఉత్కంఠభరితమైన ఎన్నికల్లో బీపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని భవాని హెడ్ గర్ల్‌గా, సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దుర్గా ప్రసాద్ రెడ్డి హెడ్ బాయ్‌గా ఘన విజయం సాధించారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



### బా ధ ్ య తా య ు ు త వ ె ు ై న నాయకులుగా ఎదగాలి: ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం

పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన హెడ్ బాయ్, హెడ్ గర్ల్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పాఠశాల అభివృద్ధికి, క్రమశిక్షణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ తోటివారికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఓటమి చెందిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు.

### ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు: ఉపాధ్యాయులు



ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రజలు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకోవడం ద్వారా పాలనలో భాగస్వాములు అవుతారని తెలిపారు. ఓటు హక్కును బాధ్యతగా వినియోగించడం, ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే ఈ మాక్ ఎన్నికలు విద్యార్థులకు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా ఎదిగేందుకు పునాది వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. కరుణాకర్, జి. సబిత, పి. శ్రీనివాస్, వి. దొరతి, జి. మాధురి, పి. లింగస్వామి, డి. భవాని, కె. నాగమనీషా, ఎన్. వెంకటయ్య, మహమ్మద్ రజియుద్దీన్, బి. సూర్యకుమారి, టి. అనురాధ, బి. కోమలి, జె. విజయ, సాజిద, యాదయ్య, శంకర్, న సరత్, చంద్రమౌళి, సమతా, వెంకటరమణ, లక్ష్మీ, రామ్ నరేష్, శ్రీహరి, కొండల్ తదితర ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి..

**సూర్యాపేట సెప్టెంబర్ 26:(విజన్ ఆంధ్ర)** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ సుబ్బలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు ఏరుకల బజార్ కమ్యూనిటీ హాల్ లో బొడ్రాయి బజార్ సెక్టార్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రోజువారి ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. ప్రతీ రోజు భోజనంలో ఒక పూట చిరుధాన్యాలతో కూడిన భోజనం ఉండేలా



చూసుకోవాలని పేర్కొన్నారు. పోషణ మాసం అనేది దేశవ్యాప్తంగా పోషకాహారంపై అవగాహన కల్పించడం, పిల్లలు, గర్భిణులు, బాలింతలు, యువతుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్రమమని అన్నారు. పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబరు 9 నుంచి అక్టోబర్ 8 వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ ఏడాది పోషణ మాసం ప్రత్యేకంగా గ్రోత్ వృద్ధి మానిటరింగ్, రక్తహీనత నివారణ, అనుబంధ ఆహారం, సాంకేతికత ఉపయోగం వంటి అంశాలపై దృష్టిసారించనుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈద ప్రవీణ్, కోడి శిరీష, మన్నెం అరుణ, వల్దాస్ లక్ష్మి, పోతురాజు ఇందు శ్రీ, బండారు మంగమ్మ, గండూరి రమేష్, దంతాల సాయి ప్రియ, సూపర్వైజర్లు గోనె నాగమణి, వీరమ్మ, స్వర్ణలత, కళావతి, అంగన్వాడీ టీచర్లు తంతేనపల్లి సుజాత, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి పరిశుభ్రమైన పర్యావరణమే పునాది..

**సూర్యాపేట సెప్టెంబర్ 26:(విజన్ ఆంధ్ర)** ఆరోగ్యకరమైన సమాజానికి పరిశుభ్రమైన పర్యావరణమే పునాదని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. శనివారం భారతీయ నర్సింగ్ కౌన్సిల్ పాఠ్య ప్రణాళికలో భాగంగా భవానీ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ రీసైక్లింగ్, మురుగునీటి శుద్ధి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నర్సింగ్ విద్యార్థులకు ఆసుపత్రి సేవలతో పాటు పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ బాధ్యతపై అవగాహన ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ఘన వ్యర్థాలను వేరు చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్,




మురుగునీటి శుద్ధి ప్రక్రియలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా క్షేత్రస్థాయి అవగాహన పొందారని పేర్కొన్నారు. తాము నేర్చుకున్న పర్యావరణ పరిరక్షణ అంశాలను సమాజంలో ప్రజలకు కూడా వివరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్ విద్యార్థులకు వివిధ వ్యర్థాల నిర్వహణ విధానాలను వివరించారు. భవానీ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మతకల చలపతిరావు ప్రత్యేక చొరవ, మార్గదర్శకత్వంతో ఫీల్డ్ విజిట్ నిర్వహించినట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సారథి, ప్రిన్సిపాల్ కీర్తన, సౌమ్య, జానకి, సిరీష, శైలజ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై ప్రాయోగిక అవగాహన పొందారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ముగింపు

**చిట్యాల సెప్టెంబర్ 26౦విజన్ ఆంధ్ర);** చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి 32వ వార్షికోత్సవం సందర్భంగా 11 రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గ్రామానికి చెందిన ఆవుల నాగరాజు రూ. 75,116కు లడ్డూను దక్కించుకున్నారు. ఉత్సవాలకు సహకరించిన దాతలకు, భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ల



# స్వర్ణ గిరిలో ఘనంగా వసంతోత్సవం

**భువనగిరి సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర):**



స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.

# తాగునీటి సమస్య కొరకు బోరును ఏర్పాటు...

### సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

**బీబీనగర్: 26/ సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)** స్థానిక ప్రజల తాగునీటి ఎద్దడి మరియు నీటి అవసరాలను తీర్చేందుకు బీబీనగర్ పరిధిలోని ఇస్రాయి పల్లి కుంటల ప్రాంతంలో నూతనంగా బోరు బావిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ బోరును ఏర్పాటు చేశామని, త్వరలోనే మోటార్ మరియు పైప్‌లైన్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ గోలీ నర్సింహ రెడ్డి, వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, మరియు రాజు , రాజకుమార్, శివ, శరత్, తదితరులు పాల్గొనడం జరిగింది

# విలేజ్ రిసోర్స్ మ్యాప్ ద్వారా కూలీల 375 పనుల అవగాహన......

### గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి...



**బీబీనగర్: 26/సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)** వి బి జి రామ్ జి, వీ జి పి మాదారం గ్రామ పంచాయతీ సోషల్ మ్యాప్ మరియు విలేజ్ రిసోర్స్ మ్యాప్ ద్వారా గ్రామస్తులకు మరియు కూలీలకు 375 పనుల మీద అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఈసీ , టి ఏ పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ ఏ, ఉపాధి కూలీలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది

# చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

**సూర్యాపేట సెప్టెంబర్ 26:(విజన్ ఆంధ్ర)**
చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి



ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. భూమి, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భావితరాలకు ఆమె జీవితం మార్గదర్శకమని తెలిపారు.కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ప్రేమ రాజు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి డి. విశాల్, డిఎంఅండ్ హెచ్ఓ వెంకటరమణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లు రవితేజ, అనూష, డిఐఇఓ సులోచన రాణి, జీఎం ఇండస్ట్రీస్ భారతి, ఇతర కుల సంఘ సభ్యులు, నాయకులు జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పహాడ్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 26( విజన్ ఆంధ్ర):**
పెన్ పహాడ్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, విద్యా ప్రమాణాల పెంపునకు, పాఠశాలల సమగ్ర అభివృద్ధికి కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక జాబితా (2026-27) శనివారం అధికారికంగా విడుదలైంది. మండల విద్యాశాఖ అధికారి ఈ జాబితాను ధృవీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు మండల వ్యాప్తంగా మొత్తం 22 మంది ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది ఎంపికయ్యారు.
ఎంపికైన వారి వివరాలు:1. సిహెచ్. అంజయ్య - గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ( జడ్.పి.హెచ్.ఎస్ గాజులమల్కాపురం)2. ఎస్కే. రఫియా - స్కూల్ అసిస్టెంట్ గణితం ( జెడ్ పి హెచ్ ఎస్ పెన్ పహాడ్)3. జె. రాధ - స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ ( జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం - చీ)
4. ఎ. సురేంధర్ రెడ్డి - స్కూల్ అసిస్టెంట్ గణితం ( జడ్.పి.హెచ్.ఎస్ భక్తలాపురం)
5. ఎన్. సంధ్యా రాణి - స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ( జడ్.పి.హెచ్.ఎస్ చీదెళ్ళ)6. ఎమ్. సునీత - స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ( జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం - చీ)
7. కె. సంపత్ - పీజీటీ ఎకనామిక్స్ ( టీజీ ఎం ఎస్ అనాజీపురం)
8. ఎస్. అనిత - టీజీటీ ఫిజికల్ సైన్స్ ( గురుకుల సింగిరెడ్డిపాలెం)
9. పి. మానెమ్మ - సీఆర్టీ ( కేజీబీవీ పెన్ ప?డ్)
10. ఎస్. కృష్ణమూర్తి - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ నాగులపహాడ్)
11. డి. గిరిజ - ఎస్జీటీ ( ఏపీపీఎస్ సీతారాంపురం)
12. ఎస్. లింగయ్య - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ అనాజీపురం)
13. ఎస్. నరేష్ - ఎస్జీటీ ఎంపీపీ ఎస్ మేగ్యా తండా
14. జి. వెంకటేశ్వర్లు - ఎస్జీటీ ( ఎంపీ యుపిఎస్ పొట్లపహాడ్)
15. పి. నవీన్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ అన్నారం - చీ, ఎస్సీ కాలనీ)
16. ఎ. సరిత - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ చీదెళ్ళ)
17. జి. శ్రీకాంత్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ చిన్నసీతారాం తండా)
18. వి. పద్మ - ఎస్జీటీ ( పి పి ఎస్ మహమ్మదాపురం)
19. వి. జాకబ్ - ఎస్జీటీ ( యు పి ఎస్ చెట్లముకుందాపురం)
20. ఎస్. మహేష్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ సింగిరెడ్డిపాలెం)
21. బి. విజయ్ కుమార్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ అనంతారం)
22. ఎమ్డి. ఖాజా వహీదుద్దీన్ - సీఆర్పీ ( జెడ్ పి హెచ్ ఎస్ గాజులమల్కాపురం కాంప్లెక్స్)
మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి త్వరలోనే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా సన్మానం చేసి, అవార్డులను ప్రధానం చేయనున్నట్లు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను పలువురు ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహించిన జిల్లా కలెక్టర్

**-వడ్డెబోయినబోయిన వెంకటేష్**

**భువనగిరి సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర):**
తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను నామమాత్రంగానే నిర్వహిస్తున్నారని ,రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డమైన వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన ఐలమ్మ 131 వ జయంతి కార్యక్రమాని జిల్లా కలెక్టర్,పరిపాలన అధికారులు మొక్కుబడిగా నిర్వహించారని వారన్నారు. ఈ యేటా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వర్ధంతిని సెప్టెంబర్ 10న, అదేవిధంగా జయంతి కార్యక్రమాలను ఏర్పాటు చేసి రజక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి కేవలం ఐలమ్మ చిత్రపటానికి పూలదండ వేసి కార్యక్రమాని ముగిస్తున్నారు.మీటింగ్ హాల్ లో గతంలో జరిగిన కార్యక్రమాల బ్యానర్లను తొలగించకుండా నిర్లక్షంగా వ్యవహారిస్తున్నారు. గతంలో పనిచేసిన కలెక్టర్లు ఐలమ్మ జీవిత చరిత్రను వారు చేసిన




పోరాటాని సభవేదికగా మాట్లాడి హాజరైన సంఘాల ప్రతినిధులతో మాట్లాడించే పరిస్థితి ఉండేది. కాని ప్రస్తుత కలెక్టర్, అధికారులు ఆ ప్రయత్నం చేయట్లేదు అన్నారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ఇచ్చిన హామీలపై, ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలపై చర్చించకుండా, అదేవిధంగా రజకులు ఎదుర్కొన్న సమస్యలను సంఘాల ప్రతినిధుల నుండి తెలుసుకోకుండా మొక్కుబడిగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని అన్నారు. కానీ జీవో నెంబర్ 9 ప్రకారం రజక సంక్షేమ కమిటీకి కలెక్టర్ చైర్మన్, ఎస్పీ మరియు సిపి స్థాయి అధికారులు ఆర్డీవో, బీసీ సంక్షేమ అధికారుల కూడినటువంటి కమిటీ జిల్లాల్లో ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూలదండ వేసి వెళ్ళిపోతున్న సందర్భంలో అధికారులను వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ నిలదీశారు. జిల్లావ్యాప్తంగా రజక వృత్తిదారులలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలను ఈ సభ వేదికగా ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడానికి వచ్చామని కానీ అధికారులు సమస్యలను వినే పరిస్థితిలో లేరన్నారు. చాకలి ఐలమ్మ తెలంగాణసాయుధ పోరాట యోధురాలు అణిచివేత,దోపిడీకి వ్యతిరేకంగా భూమి,బుక్తి వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటం తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు.వర్ధంతి జయంతి కార్యక్రమాలను భవిష్యత్తులో పునరావృతంగా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రతిఘటించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**-కౌన్సిలర్ చల్లగురుగుల కృష్ణవేణి**

**భువనగిరి సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర):**



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం. డి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ గౌరవనీయులైన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలతో అలంకరించి ,ఆమెను ఉద్దేశించి పాఠకులతో మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి. చల్లగురుగుల క్రిష్ణవేణి పాల్గొన్నారు.ఆమెను ఉద్దేశించి పాఠకులతో మాట్లాడుతూ ఆమెలోని వీరత్వాన్ని అన్యాయాన్ని ప్రతిఘటించే తత్వాన్ని అలవరుచుకోవాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రంథ పాలకుడు , గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సుంకెనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వారం

**చిట్యాల సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర);**
చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈసీసీఈ దేను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజూ



తీసుకోవాల్సిన ఆహారంలో ఇనుము, పాలు, గుడ్లు, ఆకుకూరలు, తక్కువ ధరలో దొరికే పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని, ప్రీ స్కూల్ గురించి వివరించారు. ఈ నెలలో జరిగిన కథలు, ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాల గురించి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ సునీత, ప్రధానోపాధ్యాయులు శాంతా కుమారి, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, ఏఎన్ఎంలు భాస్కర్, హేమలత, మల్లేశ్వరి, ఆశాలు వై.సుజాత, వై.సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు బి.భాగ్యశ్రీ, ఎం.రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

**చిట్యాల సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర);**
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో రజక సంఘ భవనంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరము రజక సంఘం అధ్యక్షుడు గోలి కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దొరల గడీలను బద్దలు కొట్టిన వీరనారి ఐలమ్మ అని అన్నారు. అనంతరం సంఘ భవనంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రధాన కార్యదర్శి గుండెపురి చంద్రయ్య, ఉపాధ్యక్షులు గోలి నరసింహ, కార్యవర్గ సభ్యులు గోలి ఆంజనేయులు, వడ్డేపల్లి రాములు, రజక సంఘ నాయకులు గోలి బిక్షమయ్య, గోలి శంకరయ్య, గోలి దుర్గయ్య, గోలి మల్లేష్, గోలి నరేష్, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాత మహత్యం పై ఆధ్యాత్మిక ప్రవచనం..

**సూర్యాపేట సెప్టెంబర్ 26:(విజన్ ఆంధ్ర)**

సూర్యాపేట సేవ,ఆధ్యాత్మిక మిత్ర మండలి ఆధ్వర్యంలో అక్టోబర్ ఒకటవ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు సూర్యాపేట రవి మహల్ నందు ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే గోమాత మహత్యంపై ఆధ్యాత్మిక ప్రవచనం కార్యక్రమం నిర్వహించ బడుతుందని సూర్యాపేట సేవ ఆద్యాత్మిక మిత్రమండలి అద్యక్షులు బొమ్మిడి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమం ఖచ్చితంగా సమయానికి ప్రారంభం అవుతుంది.కాబట్టి పట్టణ ప్రజలు ముందుగానే సభా వేదికకు చేరుకోవాలని తెలిపారు. పైన హాలు నిండిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోను లోపలికి అనుమతించబడదని, హాల్ నిండిన తర్వాత కింద డైనింగ్ హాలు బయట ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా కార్యక్రమాన్ని వీక్షించవచ్చని చెప్పారు. చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాలను ప్రత్యక్షంగా వీక్షించాలంటే ముందుగానే రావాలని తర్వాత వచ్చి నిర్వాహకులను ఇబ్బంది పెట్టవద్దని వారు తెలిపారు. అత్యద్భుతమైనటువంటి ఆధ్యాత్మిక



ప్రసంగము గోమాత మీద మనము కనివిని ఎరగని రీతిలో ఈ ప్రసంగం ఉండబోతుంది కాబట్టి సూర్యాపేటలోని ఆధ్యాత్మికవేత్తలు ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని వారు తెలిపారు.తాము అడగగానే రవి మహల్ ను ఉచితంగా అందిస్తున్న కర్నాటి రవికి, మరియు ఏ3 యాడ్ ఏజన్సి ప్రసన్న కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సేవా మరియు ఆధ్యాత్మిక మిత్రమండలి కార్యదర్శి వీరవల్లి విజయశంకర్,కోశాధికారి నూకల శైలేందర్,సభ్యులు కర్నాటి రవి,వాస చంద్రశేఖర్, గుండా సృజన్,బొమ్మిడి సంతోష్, ఇమ్మడి సందీప్,బేతు కిషోర్,కడుదుల రోహిత్ తూముల ప్రవీణ్,బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకం:చైర్మన్ పందిరి గీతా రమేష్

**చిట్యాల సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర)**



చిట్యాల పురపాలక సంఘం కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన చైర్మన్ పందిరి గీతా రమేష్ అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గురులింగం, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కమిషనర్, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# బి స్మాట్ భువనగిరి పట్టణ అధ్యక్షులుగా శౌ రెడ్డ

**భువనగిరి సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర):**



బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల. జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.పట్టణ అధ్యక్షుడిగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ కరస్పాండెంట్ గాదె. శౌరెడ్డి,ప్రధాన కార్యదర్శి గా ఇండియన్ మిషన్ స్కూల్ ఇంచార్జి బెజవాడ .క్లైమేంట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసి, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి స్మాట్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు తీగల జయలక్ష్మి,జిల్లా కోశాధికారి సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అబోతుల కీర్తి,సభ్యులు మిర్యాల విద్యాసాగర్,పగిడాల పురేందర్ రెడ్డి,నల్ల సత్యనారాయణ రెడ్డి,గోపాగోని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# -- బడుగుల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ

**వలిగొండ సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర)**

సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి నిలువెత్తు రూపం వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ గరిసే రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత త్యాగాలు చిరస్మరణీయమన్నారు.నాటి రజాకారులు, దొరలు, భూస్వాములు,సాగించిన దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన యోధురాలు ఐలమ్మ అని కీర్తించారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల



సాధన కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, తెగువ తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగానిలుస్తాయన్నారు.ఆత్మగౌరవం,సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికే కాకుండా భావితరాలకు సైతం నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ జక్కా జంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, నాయకులు చిలుగురి సత్తిరెడ్డి, కూర శ్రీనివాస్, గర్దాస్ నరసింహ, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి రజక సంఘం నాయకులు ఎలిమినేటి సత్యనారాయణ,మైసొల్ల లక్ష్మీ నర్స్, రామనర్సు, మైసొల్ల మచ్చ గిరి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రామునిగుండ్ల తండలో వి.బి.జి. రామ్‌జీ కార్యక్రమం

**బీబీనగర్ :26/సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)**

మండలలోని రామునిగుండ్ల తండ గ్రామంలో వి.బి.జి. రామ్‌జీ కార్యక్రమంలో భాగంగా విజిపిపి ప్రణాళికపై గ్రామ ప్రజలకు, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ద్వారా గ్రామంలోని వనరులు, అవసరాలను గుర్తించి, ఉపాధి హామీ



పథకంలో అందుబాటులో ఉన్న 375 రకాల పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు గోపీ నాయక్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపీ నాయక్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు బానోతు రవి నాయక్, భూక్యా సుధాకర్ నాయక్, పచ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి టి. విద్య, ఈసీ విజయలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, ఉపాధి హామీ కూలీలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**సూర్యాపేట సెప్టెంబర్ 26:(విజన్ ఆంధ్ర)**

జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, మరియు పర్యాటక ప్రాంతాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో టూరిజం కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ నేతృత్వంలో డిప్యూటీ కలెక్టర్లు, డీఐవో, డీఆర్వో లతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల స్థితిగతులను పరిశీలించి, వాటి అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ నివేదికను తయారు చేస్తుందని తెలిపారు. దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి జాతర, మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం, జానపహాడ్ దర్గా ఉర్సు, పిల్లలమర్రి శివాలయం వంటి ఆధ్యాత్మిక




ప్రసిద్ధి చెందిన ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. సెలవు దినాల్లో ప్రజలు సమయం గడిపేందుకు అనువుగా వల్లభాపురం, ఇతర సమీప చెరువుల వద్ద వికండ్ లేజర్ యాక్టివిటీస్, పిక్నిక్ స్పాట్లను తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పర్యాటక విధానానికి అనుగుణంగా ప్రణాళికలు ఉండాలని, స్పష్టం చేశారు.

అనంతరం డాక్యుమెంట్ ప్రదర్శన, విద్యార్థుల నృత్యలు తిలకించి, విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విజేతలకు మరియు కార్యక్రమ నిర్వహణకు కృషి చేసిన పర్యాటక, విద్యా శాఖ అధికారులకు కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో డిఆర్ఓ ప్రేమ్ రాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్స్ రవి తేజ, అనూష, డిసిహెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, డిఇఓ అశోక్ కుమార్, డిఐఇఓ సులోచన రాణీ, తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లిలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి అన్నప్రసాద వితరణ

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర ):**
నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయంలో శనివారం పౌర్ణమిని పురస్కరించుకుని సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు, జపాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు మహానైవేద్యం సమర్పించి, మంగళహారతి



ఇచ్చారు. తదనంతరం భక్తులకు స్వామివారి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.?అన్నప్రసాద కార్యక్రమ ఫౌండర్, అన్నదాన శ్రీ ధర్మసేవకులు గడగోజు సత్యనారాయణ చారి మాట్లాడుతూ... 2021 మే నెల అమావాస్య రోజున ప్రారంభమైన ఈ అన్నప్రసాద కార్యక్రమం ఉభయ దాతల సహాయ సహకారాలతో నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతినెల పౌర్ణమి మరియు అమావాస్య రోజులలో నెలకు రెండుసార్లు ఈ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో వంటశాల ప్రధానురాలు ఏర్పుల సైదమ్మ,శంభులింగేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు సైదాచార్యులు, రామోజీ నాగాచారి-నిహారిక దంపతులు, రాపోలు రవి-మహాలక్ష్మి దంపతులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి...

## ప్రతిభను ప్రోత్సహిస్తున్న సర్పంచ్ బింగి




## అలివేలుమంగ శ్రీనివాస్..

**బీబీనగర్: 26/సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)**
గూడూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బండి రాల సాయికృష్ణ తన గురువు శ్రీనివాస్ శాస్త్ర ఉపాధ్యాయుల గైడెన్స్ లో వచ్చే నెల ఢిల్లీలో జరగు జాతీయస్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొనబోతున్నాడు... అందుగ్గాను ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం మరియు ఇతర ఖర్చులకోసం 20,000 రూపాయలు అవసరమవుగా.... లిగూడూరు సర్పంచ్ బింగి అలివేల మంగ శ్రీనివాస్ 5000/- రూపాయలు మరియు ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ 2000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి సాయికృష్ణను జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసుని అభినందించారు.... గ్రామంలోని కూడా ఇలాంటి ప్రతి వాళ్లకు గుర్తించి ప్రోత్సాహకాలు అందజేయాలని పిలుపునిచ్చారు.... లిఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, అంకర్ల శ్రీనివాస్,దొనకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు...

# నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి:

## టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి.

**చండూరు,సెప్టెంబర్26,(విజన్ ఆంధ్ర):**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్-ఐజేయు చండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ కార్డుల,ఇంటి స్థలాలు,హెల్త్ కార్డుల, సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) కానీ కొనియాడారు.దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం,ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు,నల్లగొండ జిల్లాలో అక్టోబర్ 2 న అన్ని మండల కేంద్రంలో ప్రతి పత్రాలు, ఆందోళనను విజయవంతం చేయాలని,మూడవ తారీకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో మీడియా అకాడమీ,టి యు డబ్ల్యూజే ( ఐజేయు) నల్లగొండ జిల్లా సమిష్టిగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషల్ ఇంటెలిజెంట్, సోషల్ మీడియా పై నిర్వహించే అవగాహన సదస్సుకు జర్నలిస్టులు మిత్రులు అందరూ హాజరై జర్నలిస్టు వృత్తిలో నైపుణ్యత సాధించాలని వారు కోరారు. చండూరు మండలం నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు కమిటీమండల అధ్యక్షులుగా కర్నాటి



వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్,కోశాధికారిగా నారాబత్తుల రవీంద్రచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి శాలువాలతో, సత్కరించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు,ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరంగా ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులుతెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరఫున ఐక్యంగాపనిచేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన అన్నారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్,చిన్న పత్రికల సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు పాటల వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శులు కేసాని శ్రీధర్‌రెడ్డి, మొగుదాల వెంకటేశంగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,ఎజాస్, నటవ కృష్ణారావునల్ల స్వామి, ఎరుకల వంశీకృష్ణ,మాదగోని శ్రీనివాస్,బొల్లం పరమేష్,గంట శ్రీను,గంట విజయ్,సంగెపు మల్లేష్,జయకృష్ణ,ఆవుల శేఖర్, సంగెపుమల్లిఖార్జున్,దోటి లింగస్వామి, అబ్బరబోయిన రవి పలువురు జర్నలిస్టులు , యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# భూమి, భుక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

## జయంతి సందర్భంగా తుంగతుర్తి బిఆర్ఎస్



## పార్టీ కార్యాలయంలో నివాళులు

**తుంగతుర్తి సెప్టెంబర్ 26( విజన్ ఆంధ్ర )**
తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య కొనియాడారు.చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం తుంగతుర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ భీమిరెడ్డి నాయకత్వంలో తెలంగాణ సాయుధ పోరాటంలో చేరి నాటి దొరల, దేశ్‌ముఖ్‌ల దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడారని అన్నారు.విసునూరు దేశ్‌ముఖ్ ఆగడాలను ఎదిరించి మహిళా పోరాట స్ఫూర్తిని చాటిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఆమె త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి మహిళా సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తునికి సాయిలు, మట్టిపెల్లి వెంకట్, గోపగాని రమేష్, తడకమళ్ల రవికుమార్, నల్లబెల్లి వెంకటేష్, ఉప్పుల వీరయ్య, బొంకూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28 న చలో కలెక్టరేట్ ముట్టడి

## -700 సర్వే నెంబరలో పట్టాలిచ్చిన వారికి భూమిని చదును చేసి ఇవ్వడంలో మాట తప్పిన అధికారులు

భువనగిరి సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర):
ఆయా వార్డులలో నిరసన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం 2005లో 700 సర్వే నెంబర్ లో పట్టాలు ఇచ్చినవారు, ఇల్లు లేని నిరుపేదలతో అందరూ కలిసి గుడిసెలు వేయడం జరిగింది అని,వాటిని అధికారులు పోలీసులతో తీయించడం జరిగింది అని ,అధికారులు భూమిని చదును చేసి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని, కానీ సంవత్సరకాలం గడిచిన ప్రభుత్వము, అధికారులు ఇచ్చిన మాట తప్పి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని ఆవేదన వ్యక్తపరిచినారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో తారక రామా నగర్, రాంనగర్, హనుమాన్ వాడ, ఎల్బీనగర్, శివనగర్, పోచమ్మ వాడలలో ఇండ్ల పట్టా కాయితం ఇచ్చిన వారితో , ఇల్లు లేని నిరుపేదలతో కలిసి నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, ఈనెల 28వ తారీకున కలెక్టరేట్ కు పాదయాత్రగా వెళ్లి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందనీ, ఈ



ధర్నాలో పట్టా సర్టిఫికెట్లు ఉన్నవాళ్లు, ఇల్లు లేని నిరుపేదలు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యు లు గంధ మల్ల మాత య్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ కమిటీ సభ్యు లు వల్దా సు అంజయ్య, నరాల నరసింహ, కొత్త లలిత, భూ పోరాట కమిటీ సభ్యులు నారకలమ్మ, ఇక్కుర్తి కళా వతి , శంకర్, సత్తిబాబు, సుజాత, మౌనిక, స్రవంతి, కళ్యాణి, గుండెగల భారతమ్మ, ఆడెపు లలిత, ఆరే రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

# పత్తిలో దగ్గరగా విత్తే విధానం

## క్లోజర్ స్ప్రేయింగ్ పై రైతులకు శిక్షణా కార్యక్రమం

మునుగోడు సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర)



మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలోనీ రైతు వేదికలు ఏర్పాటుచేసిన కపాస్ కాంతి (మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ) కార్యక్రమంలో భాగంగా గ్రామ రైతులకు పత్తి దగ్గరగా విత్తే విధానంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. పత్తిలో సరైన మొక్కల సాంద్రత ప్రాముఖ్యతను రైతులకు వివరించారు,సాంప్రదాయ పద్ధతిలో అధిక దూరంతో మొక్కలు నాటడం కంటే, దగ్గరగా విత్తినప్పుడు ఎకరానికి సుమారు15000 మొక్కలు ఉండేలా సాగు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు పొందవచ్చని సూచించారు,ఈ పద్ధతుల్లో సాగు చేసినప్పుడు పంటకాలం తగ్గి రెండవ పంట వేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందిపత్తిలో కలుపు యాజమాన్యం కూడా అధిక దిగుబడులకు అత్యంత కీలకమని, పంట తొలి 30 రోజుల పాటు కలుపు లేకుండా ఉంచడం ద్వారా మొక్కల పెరుగుదల మెరుగుపడుతుందని తెలిపారు, గుంటక/దంతి ద్వారా అంతరకృషి చేయడంతో పాటు అవసరాన్ని బట్టి కలుపు మందులు కూలీల ద్వారా కలుపు తీయడం వంటి పద్ధతులను సమన్వయంతో చేపట్టడం సమగ్ర కలుపు యాజమాన్య విధానంగా ఉపయోగపడుతుందని వివరించారు,కలుపు మొక్కలు 2--4 ఆకుల దశలో, పంట విత్తిన 20--25



రోజుల తర్వాత అవసరాన్ని బట్టి పైరిథియోబాక్ సోడియం ం క్విజాలోఫాప్ బ్యూటైల్ కలయిక కలుపు మందును పంటకు అనువైన మోతాదులో వినియోగించడం ద్వారా పంటలోని కలుపు మొక్కలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని సూచించారు,నేల సారాన్ని పెంపొందించేందుకు ఎకరానికి 2 మెట్రిక్ టన్నుల పశువుల ఎరువును నేలలో కలపడం ద్వారా నేలలో సేంద్రీయ కార్బన్ పెరిగి, నేల సారవంతతను కాపాడుకోవచ్చని అన్నారు, అలాగే ఎరువులను ఒకేసారి కాకుండా విడతల వారీగా, ముఖ్యంగా యూరియా పొటాష్‌ను 20, 40, 60 మరియు 80 రోజుల దశల్లో పంట అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా పోషకాల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చునిపత్తి పంటలో చీడపీడలు తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు నిరంతర పంట పరిశీలన, చీడపీడలు--తెగుళ్ల నిఘా ఎంతో ముఖ్యమని రైతులకు పలు సూచనలు చేశారు, అనంతరం క్లోజర్ స్పేసింగ్ విధానంలో సాగుచేసిన రైతుల క్షేత్రాలను సందర్శించారు,ఈ శిక్షణా కార్యక్రమంలో. కేవికె కంపాసాగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.అనిల్ కుమార్,మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ,గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య,ఉప సర్పంచ్ మందుల అంజయ్య,కొరటికల్ వ్యవసాయ విస్తరణ అధికారి టి.వెంకటేష్, వార్డ్ మెంబర్స్,యాదయ్య, దేవకమ్మ, గ్రామ రైతులు,తదితరులు, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం..

సూర్యాపేట సెప్టెంబర్ 26:(విజన్ ఆంధ్ర)



తెలంగాణ వీరనారి, ధీర మహిళ చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.డీసీసీ మాజీ కార్యదర్శి, రజక సేవా సమితి అధ్యక్షుడు అక్కేనపల్లి జానయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ యండి. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుడిపాటి నర్సయ్య మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి సమాజానికి ఎప్పటికీ ఆదర్శమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 26 విజన్ ఆంధ్ర

తెలంగాణ వీరవనిత, ధైర్యసాహసాలకు ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం నుంచి ఐలమ్మ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తదుపరి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జయంతి సభలో పలువురు నాయకులు, సంఘం ప్రతినిధులు ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటాన్ని వక్తలు స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం



ఆమె చూపిన తెగువ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రజక సంఘం మండల అధ్యక్షుడు ఐతరాజు భిక్షపతి, మండల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చేరాల ప్రకాష్ (ఎశీఅ.), పట్టణ రజక సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహా మాట్లాడుతూ ఐలమ్మ పోరాట చరిత్రను, ఆమె వీరోచిత గాథను వివరించారు. ఐలమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమలో నింపుకొని, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భావితరాలకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు విద్య, సామాజిక చైతన్యం, ఐక్యత ఎంతో అవసరమని అన్నారుఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు చింతల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి లింగాల మధు, మండల ఉపాధ్యక్షులు చేరాల లింగయ్య, గోరుగంటి రవీందర్, కోశాధికారి లింగాల సురేష్, సహాయ కార్యదర్శి చింతల ఉపేందర్, గరిసె జంగయ్య, బండురాల సుశీల, ముదిగొండ రాములు, ఎలుకరాజు వెంకటయ్య, సంగెం గణేష్, పెద్దిరెడ్డి గోపాల్, దోసపాటి రాజశేఖర్, ఎర్రబోతు మహేష్, గోరుగంటి దశరథ, యంజాల కృష్ణ, కలుకూరి పాండు, బుచ్చయ్య, రామచెర్ల సందయ్య, గోరుగంటి నరసింహ, గోరుగంటి బాలయ్య, అమనగంట

## ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

అడ్డగూడూరు, సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర):



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరియు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రాచకొండ రమేష్, శ్రీకాంత్, డీసీసీ ఉపాధ్యక్షుడు జోజి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్, కాంగ్రెస్ నాయకులు రమేష్, సోమిరెడ్డి, సత్యనారాయణ, రమేష్,మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, పరుశరాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా లేబర్ సెల్ కో-కన్వీనర్‌గా నవీన్ కుమార్ రెడ్డి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర ):

భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా లేబర్ సెల్ కో-కన్వీనర్‌గా జమాండ్ల నవీన్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు ఇతరాజు సిద్దు ఆదేశాల మేరకు, బిజెపి లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సీనియర్ నాయకుల సలహాలు, సమగ్ర సమీక్ష అనంతరం ఈ నియామకం చేపట్టినట్లు శనివారం ప్రకటన విడుదల చేశారు. ?పార్టీ సిద్ధాంతాల పట్ల నవీన్ కుమార్ రెడ్డికి ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ, సమాజం పట్ల ఆయన సేవలను గుర్తించి ఈ




బాధ్యతను అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ, కార్మికుల సంక్షేమానికి మరియు పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పదాధికారులు మరియు కార్యకర్తలు నవీన్ కుమార్ రెడ్డికి పూర్తి సహకారం, మద్దతు అందించాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నవీన్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తనన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మునుగోడు సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర)

మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజున రజక సంఘం అధ్యక్షులు బాతరాజు సత్తయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా



మాట్లాడుతూ.చాకలి ఐలమ్మ తెలంగాణ కోసం చేసిన సేవలు మరువ లేనివనీ కొనియాడారు,ఈ కార్యక్రమంలో. రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి రేవెల్లి సైదులు, మండల నాయకులు రేవెల్లి అంజయ్య, రేవెల్లి సైదులు, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,మారగోని అంజయ్య, ముచ్చపోతుల నర్సింహ్మా,దుబ్బ వెంకన్న, రేవెల్లి సత్తయ్య, అక్కనపెల్లి సతీష్, కట్టేకుంట్ల నవీన్, అయితగోని లింగస్వామి, ముఖ్య నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం పూర్తి: కలెక్టర్,ఎస్పీ

## నిమజ్జనానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు ప్రజలకు కృతజ్ఞతలు

**నల్గొండ జిల్లా సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర);**
నల్గొండ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సవ్యంగా నిర్వహించేలా సహకరించిన జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కొంతమంది కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన



సందర్భంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించినందుకు కలెక్టర్, ఎస్పీలు వచ్చిన సభ్యులను అభినందించడమే కాకుండా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని, సూచనలు పాటిస్తూ ప్రజలు, అధికారులు, సభ్యులు సమన్వయంతో గణపతి నవరాత్రులు విజయవంతంగా ముగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, డీఆర్వో దశరథ తదితరులు పాల్గొన్నారు.

# బి స్మాట్ భువనగిరి పట్టణ అధ్యక్షులుగా శౌ రెడ్డి

**26/సెప్టెంబర్(విజన్ ఆంధ్ర)**



బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల. జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.పట్టణ అధ్యక్షుడిగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ కరస్పాండెంట్ గాదె. శౌరెడ్డి,ప్రధాన కార్యదర్శి గా ఇండియన్ మిషన్ స్కూల్ ఇంచార్జి బెజవాడ .క్లైమేంట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసి, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి స్మాట్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు తీగల జయలక్ష్మి,జిల్లా కోశాధికారి సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అబోతుల కీర్తి,సభ్యులు మిర్యాల విద్యాసాగర్,పగిడాల పురేందర్ రెడ్డి,నల్ల సత్యనారాయణ రెడ్డి,గోపాగోని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు కుంకుమ జలాలతో మట్టి వినాయకుడి నిమజ్జనం

**నల్గొండ జిల్లా సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర);**
నల్లగొండ పట్టణం 38వ డివిజన్ శివరాం నగర్‌లో బజరంగీ యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడికి స్వహస్త అభిషేక నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి భక్తులు తీసుకొచ్చిన పసుపు, కుంకుమ కలిపిన నీటితో వినాయకుడికి స్వయంగా అభిషేకం చేసి నిమజ్జనం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి హాజరయ్యారు. ముఖ్య వక్తగా ఆధ్యాత్మిక విశ్లేషకులు, సామేరి పంచానన దివ్య పీఠం ప్రధాన సంచాలకులు ఆర్కే వేదాంతం పాల్గొన్నారు. తోగోటి రమేష్



మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి చక్కటి కార్యక్రమానికి తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచి తీసుకొచ్చిన పసుపు, కుంకుమ నీటితో స్వయంగా అభిషేకం చేయడం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన కార్యక్రమమన్నారు. భారీ విగ్రహాల కంటే మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ సూచించారు. కార్యక్రమంలో మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన భజన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. భజనలతో శివరాం నగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో బజరంగీ యూత్ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో

# నవ చైతన్య యూత్ గణేష్ ని దర్శించుకున్న బీజేపీ నాయకులు

**మర్రిగూడ, సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర):**



మర్రిగూడ మండలం కేంద్రంలో నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా పలువురు ప్రముఖ బీజేపీ నాయకులు విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇలాంటి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని కొనియాడారు. యూత్ సభ్యులు చేస్తున్న ఈ వేడుకల నిర్వహణను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పందుల రాములు గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు గ్యార గోపాల్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి, బీజేపీ మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి చాపల వెంకన్న, మండల కార్యదర్శి కుక్కల వెంకటేష్,గ్రామస్తులు గ్యార హరికృష్ణ, పల్లె వరుణ్, యాచారం లక్ష్మయ్య, గ్యార యాదగిరి, గ్యార మహేష్, పల్లె చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివిసి ట్రాక్టర్స్ కంపెనీ రైతులకు మెరుగైన సేవలు అందించాలి

## -- దస్ మేష్ ట్రక్-731 హార్వెస్టర్ లను రైతులకు అందించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర):**
వివిసి ట్రాక్టర్స్ ఆధ్వర్యంలో వచ్చిన నూతన హార్వెస్టర్లు రైతులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలను పొందాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. శనివారం మిర్యాలగూడలోని వివిసి ట్రాక్టర్స్ ఆధ్వర్యంలో దస్ మేష్ ట్రక్ -731 హార్వెస్టర్ లను రైతులకు జనరల్ మేనేజర్ దుగ్యాల ప్రజాపతి తో కలిసి అందించి ఆయన మాట్లాడారు. రైతులు తమ పంట పొలాలను త్వరితగతిన తీసుకునేందుకు ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నందున వివిసి కంపెనీ యాజమాన్యం వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా మంచి సర్వీసును అందించాలన్నారు. ఆధునాతనమైన సాంకేతిక తో పాటు పూర్తిస్థాయిలో స్టీల్ విడి



భాగాలతో నిర్మితమైన దస్ మేష్ ట్రక్ -731 హార్వెస్టర్లు రైతులకు ఎంతో లాభదాయకమని తెలిపారు. ధాన్యాన్ని వేగవంతంగా ట్రక్కు లోకి లోడ్ చేయడానికి అణువుగా ఉండే విధంగా నిర్మితమైన ఈ హార్వెస్టర్, ఏకకాలంలో 15 బస్తాల స్టోరేజ్ నిలువ సామర్థ్యమును కలిగి ఉండటం గొప్ప విషయం అన్నారు. ఆయన వెంట వివిసీ ట్రాక్టర్స్ మేనేజర్ స్వాతి రెడ్డి, సర్వీస్ మేనేజర్ కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# పనులు పరిశీలించిన ఎంపీడీవో సునీత..

**నూతనకల్, సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర)**
మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామంలో జరుగుతున్న పల్లె దావకాన, వివో బిల్డింగ్ ల పనులను శనివారం ఎంపీడీవో సునీత, సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లతో కలిసి



పరిశీలించారు.పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బక్క హేమ్లా తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్,ఆయా శాఖ అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం:గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర);**
వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శాసనసభ సెంట్రల్ హాల్‌లో ఆమె చిత్రపటానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ



పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన ధీరవనిత అని, భూస్వామ్య వ్యవస్థకు ఎదురొడ్డి ఆమె చూపిన తెగువ అసమానమని అన్నారు. ఆమె పోరాటం పేదల హక్కులు, ఆత్మగౌరవం కోసం చైతన్యం నింపిందని, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని, ఆమె స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, శాసన మండలి సెక్రెటరీ నరసింహాచార్యులు, శాసనసభ సెక్రెటరీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రసాయనాలు పిచికారీ చేసేటప్పుడు వ్యక్తిగత రక్షణ పాటించాలి

**లింగాల గ్రామంలో రైతులకు పి.పి.ఇ కిట్లపై అవగాహన**
**గడ్డిపల్లి కేవీకే రావ్ ప్రోగ్రామ్‌లో భాగంగా సెయింట్ థెరిస్సా కళాశాల విద్యార్థుల ప్రదర్శన**

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26 ( విజన్ ఆంధ్ర): వ్యవసాయంలో పురుగుమందులు, కలుపుమందులు ఇతర రసాయనాలను పిచికారీ చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించాలని ఏలూరుకు చెందిన సిహెచ్.ఎస్.డి.ఎస్.టి సెయింట్ థెరిస్సా కళాశాల ఫర్ ఉమెన్ (అటానమస్) బి.ఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు సూచించారు.



సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామంలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం లో భాగంగా శనివారం రైతులకు పి.పి.ఇ కిట్ల వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. రసాయనాలు పిచికారీ చేసేటప్పుడు అవి శరీరంపై, కళ్లపై పడకుండా, శ్వాసకోశంపై ప్రభావం చూపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రైతులకు మాస్క్, గ్లౌజులు, గాగుల్స్ (కళ్లద్దాలు), రక్షణ దుస్తులు, గమ్‌బూట్లు వంటి పి.పి.ఇ కిట్‌లోని పరికరాలను చూపిస్తూ వాటి ప్రాధాన్యతను ప్రాక్టికల్‌గా వివరించారు. రసాయనాల పిచికారీ సమయంలో కిట్‌ను సరిగ్గా ధరించడం, పని పూర్తయిన తర్వాత చేతులు, శరీరాన్ని శుభ్రంగా కడుక్కోవడం వంటి భద్రతా సూత్రాలను రైతులకు తెలియజేశారు. ఈ సురక్షిత పిచికారీ పద్ధతుల అవగాహన కార్యక్రమంలో లింగాల గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థినులు ఎమ్. పల్లవి, చ. సిరి, ఎ. లీలా అభినయ, ఎమ్. రీతిక ఇ. యశస్విని పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్26(విజన్ ఆంధ్ర);



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను పెద్దవూర మండల కేంద్రంలోని రజక సంఘం మండల అధ్యక్షులు వూరే శేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని,ఆమె ధైర్యం,తెగువ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం రజాకార్లకు,దొరలకు ఎదురొడ్డి పోరాడిన వీరనారి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకట్ మల్లికార్జున్ బొడ్డు వెంకన్న రేబిల్లి ఎల్లేష్ బొడ్డు శంకర్ ఊరే సైదులు బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ భూ రీ-సర్వేపై రైతులకు అవగాహన

**భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే డిజిటల్ భూ రీ-సర్వే**
**చండూర్ ఆర్డీవో శ్రీదేవి**

నాంపల్లి, సెప్టెంబర్, 26 (విజన్ ఆంధ్ర): డిజిటల్ భూ రీ-సర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించేందుకు మండలంలోని బ్రాహ్మణ గౌరారంలో నేమిల్లగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చండూరు ఆర్డీవో శ్రీదేవి భూ రీ-సర్వే విధానం, భూముల వివరాల నమోదు, సర్వే సమయంలో రైతుల భాగస్వామ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. బ్రాహ్మణ గౌరారం గ్రామ శివారులో 526 ఎకరాల భూమి ఉన్నదని, పట్టా భూములు, ప్రభుత్వ భూములు,



దశాబ్దాల కాలం నాటి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ భూ రీ -సర్వే ని చేపడుతుందని తెలిపారు. భూ రికార్డులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పక్కాగా నమోదు చేయడమే డిజిటల్ భూ రీ-సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలు, హక్కుల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సర్వే సమయంలో అధికారులు గుర్తించిన వివరాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో శ్రీదేవి సూచించారు. అనంతరం తహసీల్దార్ అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ భూములకు ఖచ్చితమైన హద్దులు నిర్ణయించడం వల్ల భవిష్యత్తులో కొనుగోలు, అమ్మకాలు, బ్యాంకు రుణాలు మరియు భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత సులభతరం అవుతుందని స్పష్టం చేశారు. భూ రీ-సర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డుల్లో స్పష్టత ఏర్పడి, భవిష్యత్‌లో భూ సంబంధిత వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని తెలిపారు. రైతులు అధికారులు నిర్వహించే అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని సర్వే ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రాణా ప్రతాప్ సింగ్, ఆర్ఐ గోపిరాజు, నేమిల్లగూడెం గ్రామ సర్పంచ్ నారాయణ రెడ్డి, వడ్డేపల్లి సర్పంచ్ జింపాల లక్ష్మి సైదులు, దామెర సర్పంచ్ దామెర శోభ సహదేవ్, జీపిఓ శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు (విబిజి) రాంజీ పైన అవగాహన కార్యక్రమం

మునుగోడు సెప్టెంబర్ 26(విజన్ ఆంధ్ర)



మునుగోడు మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో శనివారం రోజున సర్పంచ్ వరకుప్పల భువనేశ్వరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన గ్రామసభ ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ మౌలిక వసతులు ప్రభుత్వ పథకాల గురించి విబిజి రాంజీ గురించి గ్రామ పెద్దలకు అవగాహన కల్పించారు,అనంతరం, పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు, చిన్నపిల్లలకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు, గ్రామంలో నూతన పింఛన్లు అప్లై చేసుకున్న వారికి ఎంక్వయిరీ చేసి పలు సూచనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో. పి ఆర్ ఎ ఈ సతీష్ రెడ్డి, అంగన్వాడి టీచర్ నాగమణి, ఆశ వర్కర్ లక్ష్మి,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ..

**మహిళ పోరాట స్ఫూర్తిదాత ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..**
**తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి..**

నూతనకల్, సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి విగ్రహ ఆవిష్కరణను శనివారం విగ్రహ దాత తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజాయుద్ధ నౌక ఏపూరి సోమన్న లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఏపూరి సోమన్న లు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట దళంలో చేరి భీమిరెడ్డి నాయకత్వంలో పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నేటి మహిళలు, యువత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని,వారి ఆశయాలను పునికి పుచ్చుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు వీరమల్ల



వెంకన్న,మండల నాయకులు మైలారపు ఉప్పలయ్య, వీరమల్ల శ్రీను,నరసయ్య, వీరమల్ల భాను, వంశీ, వెంకటేష్ ,యాదగిరి, శ్రీకాంత్, నెల్లుట్ల మహేష్, రాము, వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి..**

నూతనకల్, సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర) చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని



పోరాటం చేసి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా గలమెత్తిన నిప్పు కనిక ఐలమ్మ అని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగం సుధాకర్ రెడ్డి,చురుకంటి చంద్రారెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, జాంగిర్, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,నకిరేకంటి వెంకన్న, సామ ఉపేందర్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, వీరబోయిన వెంకన్న,ఉపేందర్, దేవలింగం,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌ను ఈ నెల 30లోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో**

జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌పై సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియపై మండలాల వారీగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా పంటల సాగు విస్తీర్ణం, పంటల సరళి, సాగు చేయని భూములు, పంటలు లేని భూములకు సంబంధించిన వివరాలను కచ్చితంగా గుర్తించేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు. డిజిటల్



క్రాప్ సర్వేలో సర్వేయర్ నమోదు చేసిన పంట వివరాలు సంబంధిత రైతుల మొబైల్ ఫోన్‌లకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ ద్వారా పంపబడతాయని అధికారులు తెలిపారు. రైతులు తమకు అందిన పంట నమోదు వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే తక్కువగా నమోదైన నారాయణపురం, యాదగిరిగుట్ట మండలాల్లో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



పంటల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఖచ్చితమైన, పారదర్శకమైన పంట నమోదు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా సేకరించిన నాణ్యమైన సమాచారం ఆధారంగా రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ రెడ్డి, డీడీఏ దేవసింగ్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా బ్రిడ్జి

**త్రిపురారం, సెప్టెంబర్ 26 (విజన్‌ఆంధ్ర)**

మండలకేంద్రం నుండి బెజ్జికల్ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో మండలకేంద్రం శివారులో చెరువుకట్టపై ఉన్న బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జిపై వర్షపు నీరు నిలిచి ప్రమాదకరమైన గుంతలు ఏర్పడుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జిపై వర్షపు నీరు చేరడంతో ప్రమాదకరమైన గుంతలతో వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. బ్రిడ్జిపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ ఏ గుంతలు ఉన్నాయో



అర్థం కాక వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వర్షపు నీరు నిండడంతో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జికి మరమ్మత్తులు చేపట్టి వాహనదారులు ప్రమాదాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులు పంట మార్పిడి వైపు అడుగులు వేయాలి

**తుర్కపల్లి ,సెప్టెంబర్ 26 విజన్ ఆంధ్ర**

రైతులు పంట మార్పిడి వైపు అడుగులు వేయాలని పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, ఉద్యాన అధికారి స్నేహిత లు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచడానికి రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు లాభాలను వివరించారు. కోతులు, అడవి పందుల బెడద ఉండడం మొక్కలు నాటిన తర్వాత నాలుగవ ఏడాది నుండి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ప్రతి సంవత్సరం ఆదాయం పొందవచ్చని ,రవాణా మార్కెటింగ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు కేటాయించిన టీజీ ఆయిల్ ఫీల్డ్ కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుందని, ఒక్క ఎకరానికి సుమారు 10 నుండి 12 టన్నుల దిగుబడి వస్తుందని, కనుక దీని ద్వారా సంవత్సరానికి ఒక్క ఎకరాకు సుమారు ఒక లక్ష 20వేల రూపాయల నుండి 1,50,000 వరకు నికర ఆదాయం పొందవచ్చు అని, రైతులు ప్రభుత్వ



ప్రోత్సాహకాలు అందిపుచ్చుకొని ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో ఎరువుల యజమాన్య పద్ధతులను కోరమండల్ కంపెనీ ఏజీఎం ప్రసాద్, ప్రసన్న కుమార్ ఆర్గానిక్ సైంటిస్ట్ నాయుడు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పనగట్ల సుదర్శన్, టిజీ ఆయిల్ ఫీల్డ్ డిఎం ప్రవీణ్ రెడ్డి, ఏఈవోలు ఉమారాణి, జెస్సీ, హెచ్ఈఓ మంజుల, ఎఫ్ఓ మౌనిక, రైతులు పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో మాజీ మున్సిపల్ చైర్మన్ పై వ్యక్తిగత దూషణలు

## -- వన్ టౌన్ లో ఫిర్యాదు ల

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 (విజిన్ ఆంధ్ర):**

నకిలీ ఐడి తో సోషల్ మీడియాలో మాజీ మున్సిపల్ చైర్మన్ పై వ్యక్తిగత దూషణలతో అసత్య ప్రచారం చేయడం పట్ల చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు తిరునగర్ భార్గవ్ ఫౌండేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పదవీకాలం



పూర్తయి 20 నెలలు అయిన తర్వాత ఇప్పుడు మున్సిపల్ కార్యాలయ అవినీతిపై అసత్యపు ప్రచారం చేయడం తగదు అన్నారు. నిజంగా అవినీతికి పాల్పడితే చట్టపరమైన ఆధారాలతో సంబంధిత అధికారులకు, పోలీసులకు అందించి చర్యలు తీసుకోవాలి కానీ ఇలా అసత్యపు ప్రచారంతో వ్యక్తిగత పరువు ప్రతిష్టలకు భంగం కలిగించడం మంచిది కాదన్నారు. మున్సిపల్ చైర్మన్ గా పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వహించి పట్టణ అభివృద్ధికి సహకరించిన తిరునగర్ భార్గవ్ ప్రతిష్టనువ దెబ్బతీయాలని చూడడం అవివేకమన్నారు. తక్షణమే మిర్యాలగూడ క్రైమ్ పేరుతో ఫేక్ ఐడి ని క్రియేట్ చేసి పట్టణ వాతావరణాన్ని రెచ్చగొట్టేలా చేస్తున్న సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు వినతిపత్రంలో తెలిపినట్లు చెప్పారు. వినతి పత్రం అందించిన వారిలో టి ఎన్ బి సభ్యులు సముద్రాల వినయ్, రామకృష్ణ ముఖేష్ మహేష్ సిద్ధం మధు రాజేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలి

## ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో**






జిల్లా బి.సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, భూమి, భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు, పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజిరెడ్డి,జిల్లా బి. సి అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నార

# చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన శేఖర్ రెడ్డి

**భువనగిరి సెప్టెంబర్26(విజన్ ఆంధ్ర);**

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా బి.ఆర్.ఎస్ నేతలతో కలసి తెలంగాణ భవన్ లో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన



భువనగిరి మాజీ శాసనసభ్యులుడబిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి సందర్శించారు.